సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,26 డిశంబర్ 2023

అందరూ బాగుండాలి... ఆంధ్రకు ముఖ్యమంత్రిగా జగనే ఉండాలి

- ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి

కాకినాడ, మేజర్ న్యూస్ : అందరూ బాగుండాలి ఆంధ్రకు ముఖ్యమంత్రిగా జగనే ఉండాలి అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి క్రిస్మస్ పర్వదిన సందర్భంగా వివిధ చర్చిల్లో క్రైస్తవ సోదరీ సోదరులకు మనస్ఫూర్తిగా విన్నవించుకున్నారు. సోమవారం ఉదయం నుండి ఆయన కాకినాడ నగరంలో ఉన్న పలు క్రీస్తు ఆలయాలను సందర్శించి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిలో భాగంగా దుమ్ములపేటలో ఉన్న మోస అబ్రహం చర్చిలో మాట్లాడుతూ క్రిస్మస్, రంజాన్, హిందూ పండగలు కులమతాలకు అతీతంగా సమిష్టిగా జరుపుకునే సంప్రదాయం మన ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా జగన్‌తిరిగి

ఎన్నికయ్యేందుకుగాను ప్రతి క్రైస్తవ సోదరులు మనస్ఫూర్తిగా ఆ క్రీస్తుని ప్రార్థించాలని కోరినట్లు ఎమ్మెల్యే ద్వారంపూడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, వైకాపా నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్, జిల్లా ఐటి కోఆర్డినేటర్ కృష్ణప్రియ, అనంత, గద్దెపల్లి దానమ్మ దాసు, పెంకె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రాగా రాష్ట్రం వెలుగొందాలి

- వై జంక్షన్ నుంచి లాలా చెరువు వరకు"ఆడుదాం ఆంధ్రా" 5 కే రన్
- ఎంపీ మార్గాని భరత్ రామ్
- ఇంచార్జి జేసీ,కమిషనర్ దినేష్ కుమార్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా ఆరోగ్యం ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం ఉదయం స్థానిక వై జంక్షన్ వద్ద "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమాన్ని ఎంపీ భారత్ రామ్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ ప్రారంభించారు.ఎంతో అట్టహాసంగా వై జంక్షన్ నుంచి లాలా చెరువు వరకూ 5 కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్ పి మార్గని భరత్ రామ్ మాట్లాడుతూ నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. అయితే ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయంగా కొనసాగించాలన్నది సీఎం జగనన్న ఆలోచన అన్నారు. సీఎం ఎలా ఫిట్ గా ఉన్నారో, ఈ రాష్ట్ర ప్రజలంతా అంతే ఫిట్ గా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం జగనన్న ఈ చైతన్య కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. చిన్న పిల్లల నుండి పెద్దల దాకా ప్రతీ ఒక్కరూ 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో మమేకమై తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిందిగా

ఎంపీ భరత్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా చేయవచ్చు, దేనినైనా సాధించవచ్చు అన్నారు. దేశంలోనే అతిపెద్ద క్రీడా కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగనన్న తలపెట్టిన'ఆడుదాం ఆంధ్రా' అన్నారు. మనం ఫిట్‌గా ఉంటేనే రాష్ట్రం ఫిట్ గా ఉంటుందని, అప్పుడే అభివృద్ధి దిశగా ఏపీ శరవేగంగా పరుగులు పెడుతుందని తెలిపారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నెట్ బాల్, పలు వ్యాయామాలతో ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, స్థానిక నాయకులు సందడి చేశారు. యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఇంఛార్జి జాయింట్ కలెక్టర్ , ఆర్ ఎంసి కోఎస్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి నిర్వహించే ఈ టోర్నమెంట్ క్రీడోత్సవాలు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడోత్సవాల్లో ముఖ్యంగా5అంశాల్లో క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే క్రీడా కారుల నమోదు, టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి క్రీడలో పురుషులు, మహిళల జట్లు పాల్గొంటా యన్నారు. క్రికెట్, వాలిబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో టీములతో పాటుగా పోటీలేని క్రీడలలో భాగంగా యోగ, టెన్నికోయిట్, మారథాన్ విభాగాల్లో పోటీలు ఉంటాయనిపేర్కొన్నారు.పురుషుల,మహిళల బృందాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న దృష్ట్యా, జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ఆధ్వర్యంలో క్రీడా పోటీలను విజయవంతం చేయాడానికి ప్రణాళిక సిద్ధం చేశామని, అదే విధంగా ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజా ప్రతినిధులను, అధికారులను ఈ పోటీల్లో భాగస్వామ్యం చెయ్యడంతో పాటు ప్రతి ఒక్కరూ కూడా పాల్గొనాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో 19 మండలాలు 512 సచివాలయాల పరిధిలో 1,74,953 మంది క్రీడాకారులు ఇప్పటి వరకు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఇందులో పురుషలు 1,07,184 మంది కాగా మహిళలు 67,769 మంది ఉన్నారన్నారు. క్రీడలు వారీగా క్రికెట్ క్రీడకు సంబందించి 66009 మంది, బాడ్మింటెన్ కు 19239 మంది, వాలీబాల్ గేమ్‌కు 35422 మంది, కబడ్డీ కి 35939 మంది, ఖోఖో క్రీడకు సంబందించి 36063 మంది నమోదు అయ్యారని పేర్కొన్నారు. జిల్లాలో క్రికెట్ ఆటకు 196 గ్రౌండ్స్, బాడ్మింటెన్ కు 307, వాలీబాల్ గేమ్ కు 335, కబడ్డీ కి 330, ఖోఖో క్రీడకు 322 గ్రౌండ్స్ క్రీడలను నిర్వహించేందుకు ఎంపిక చేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో రుడా ఛైర్మన్ రౌతుసూర్యప్రకాశరావు,రాజమండ్రి కోఆర్డినేటర్ డా.గూడూరి శ్రీనివాస్, స్థానిక నేతలు అడపా శ్రీహరి, మార్తి లక్ష్మి, నక్కా శ్రీనగేష్, ఎన్వీ శ్రీనివాస్,వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు అరీఫ్, తాతబ్బాయి, నగర పాలక సంస్థ , అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు

గోకవరం, మేజర్ న్యూస్ : సోమవారం వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో బిజెపి మండల అధ్యక్షులు అటల్ బిహారి వాజ్ పాయ్ పుట్టినరోజు వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వృద్ధులకు దుస్తులను పంచిపెట్టి స్వీట్లు పంపిణీ చేశారు. దేశ శ్రేయస్సు కోసం బ్రహ్మచారిగా ఉంటూ నీతి నిజాయితీలతో రాష్ట్ర ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, కాకినాడజిల్లా ఉపాధ్యక్షులు కామినేని జయశ్రీ, జగ్గంపేట అసెంబ్లీ కోకన్వీనర్ కోన వెంకట సురేష్, గోకవరం మండల అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి దొర, మండిగవెంకన్న దొర, పిల్ల సత్యనారాయణ, వీ సందీప్, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత మెట్ల వర్ధంతి సందర్భంగా దుప్పట్లు పంపిణీ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : దివంగత నేత, మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు వర్ధంతిని అంబాజీపేటలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ మెట్ల చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం టిడిపి నాయకులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుప్పట్లను పేదలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, చిన్నం బాలవిజయరావు, గూడాల ఫణి, రవణం రాము, గుంటూరి మురళీకృష్ణంరాజు, నాగవరపు అన్నవరం తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు వర్ధంతి సందర్భంగా అమలాపురంలో ఆయన ఘాట్ వద్ద పలువురు నాయకులు నివాళులర్పించారు. పి.గన్నవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, మోత వెంకటేశ్వరావు, పెదపూడి శ్రీనివాస్‌రావు, పెచ్చేటి శివ, సత్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి రోజు వేడుకలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ పుట్టినరోజు వేడుకలు స్టేట్ కౌన్సిల్ మెంబర్ శిష్ట కుటుంబరావు ఇంటి వద్ద ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅ తిథిగా నరసరావుపేట జిల్లా ఇంచార్జ్ తమలంపూడి రామకృష్ణారెడ్డి, కొత్తపేట బిజెపి కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, సీనియర్ బిజెపి నాయకులు అల్లూరి కృష్ణంరాజు, ముదునూరు గోపాల రాజు, చేకూరి రమేష్ సుబ్బరాజు, ఎలమర్తి సత్తిపండు,అద్దేపల్లి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై అంగన్వాడీలు నిరసన

- 14వ రోజుకు చేరిన రిలే దీక్షలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అంగన్వాడి వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరుకుంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం దీక్షలు వేదిక వద్ద అంగన్వాడీలు క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ జిల్లా కోశాధికారి కె.రామలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు చర్చలకు పిలిచి ఏ ఒక్క డిమాండ్ పరిష్కారం చెయ్యలేదని అందుచేతనే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టారని తెలిపారు. అంగన్వాడీలకు కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కలిపించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు సానుకూలంగా పరిష్కారం చెయ్యాలని లేని పక్షంలో అంగన్వాడీల పోరాటం మరింత పెద్ద ఎత్తిన చెప్పడతారని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, అలాగే కనీసం అంగన్వాడీ కార్యకర్తలకు రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ గా వచ్చి, అక్కడ మానవహారం నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం, రంపచోడవరం మండలాలకు చెందిన ఆశా వర్కర్లు, హెల్పర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ఘనంగా శ్రీఅభయ ఆంజనేయ ఏకాహ మహోత్సవం

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గొల్లప్రోలుపట్టణ రాయవరం రోడ్డు గాంధీనగరం సెంటర్ లో కొలువైన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజాము నుండి మంగళవారం ఉదయం 5.గంటల వరకు నిరంతరయంగాపూజ గురువులు కుంపట్ల బాపన నాయుడు అధ్యక్షతన భగవన్నామ సంకీర్తనలు జరుగును. ఈ ఏకాహ కార్యక్రమానికి విచ్చేసిన అధికార పార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు మొగలి అయ్యారావు బిజెపి పార్టీ నాయకుడు కర్రీ సత్యనారాయణ 10. వార్డ్ కౌన్సిలర్ మొగలి దొరబాబు ఆలయ కమిటీ నిర్వాహకుడు బుర్ర వీరబాబు విశ్వహిందూ పరిషత్ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారతరత్న డాక్టర్ అటల్ బిహారీ వాజపేయికి ఘననివాళి

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : రాజనీతిజ్ఞుడు, సుపరిపాలనా దక్షుడు అటల్ జీ భారతరత్న డాక్టర్ అటల్ బిహారీ వాజపేయి 99వ జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు కూరాకుల రాజా ఆధ్వర్యం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ పాల్గొని అటల్ జీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రధానిగా జాతీయ రహదారులు నిర్మాణం,సాంకేతిక పరిజ్ఞానం , పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచంలో భారత దేశానికి గుర్తింపు తెచ్చిన దేశ సేవకుడు, తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అటల్ జీ అన్నారు. అనంతరం 1992 లో అయోధ్య కరసేవ కి వెళ్ళిన శ్రీరామ భక్తులు తోట వెంకట రత్నం,అడపా సాంబయ్య, జవ్వాదుల రాజులమ్మ లను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగు ధర్మరాజు, డి.సాయిబాబా, కేలంగి రమణ , కె.ఆదివిష్ణు , కోన సన్యాసిరావు,యస్ బాబురావు పాల్గొన్నారు.

అంబాజీపేటలో ఘనంగా గొబ్బెమ్మ పూజలు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ధనుర్మాసం సందర్భంగా గౌరీ దేవికి, విష్ణు మూర్తికి చిన్నారులు గొబ్బెమ్మ పూజ, గొబ్బమ్మ పాటలు పాడుతూ పూజలు నిర్వహిం చారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో బాలికలు శ్రీ కృష్ణుని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.

రైతుల స్థాయిలో వితనోత్పత్తికి రిలయన్స్ ఫౌండేషన్ చేయూత

సామర్లకోట,మేజర్న్యూస్ : రైతుల స్థాయిలో వితనోత్పత్తికి రిలయన్స్ ఫౌండేషన్ చేయూత నివ్వడం మాకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని రైతు సూర్యనారాయణ అంటున్నారు. వారి మాటల్లోనే ...నాపేరు మామిడిశెట్టి సూర్యనారాయణ మాది కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వెంకట కృష్ణరాయపురం గ్రామం. నేనుగత 35 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నాను. నేను 9 ఎకరాలు కౌలుకి తీసుకుని వరి సార్వా మరియు దాళ్వా పండిస్తున్నాను. సార్వకి స్వర్ణ, దాళ్వాకి 3626 బోండాల రకం సాగు చేసేవాడిని. నేను ప్రతి ఏడాది విత్తనాలు కోసం ఎక్కువ ఖర్చు చేసేవాడిని ప్రతి సవత్సరం నా 9 ఏకారాలకు సుమారుగా 9000 వేల రూపాలలు కేవలం విత్తనం కోసమే ఖర్చు చేసేవాడిని. రిలయన్స్ ఫౌండేషన్ వారు మాగ్రామంలో వితనోత్పత్తి కార్యక్రమమం గూర్చి రైతులకి అవగాహన కల్పించారు.

అంతే కాకుండా రైతులకు ఫౌండేషన్ సీడ్ ను వితనోత్పత్తి కార్యక్రమం ద్వారా సాగు చేస్తే రాబోయే రెండు మూడు పంటలకు విత్తనం బయట కొనొక్కోకుండా ఆ విత్తనమే సరిపోతుందని తెలియజేశారు. వితనశుద్ధి ఏవిదంగా చేసుకోవలో చేసి చూపించారు. విత్తన శుద్ధికి సుడోమోనస్, కర్బండిజమ్.బావిస్టిన్‌పౌడర్‌ను ఉపయోగించవచ్చునని తెలియజేశారు.

రైతు స్వయంగా విత్తనం తయారుచేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనలును తెలియజేశారు. నేను రిలయన్స్ ఫౌండేషన్ వారిని 50 కేజి లు 3626 ఫౌండేషన్ విత్తనాలను ఇప్పించవలసినదిగా కోరాను. ఆ విత్తనాన్ని నా 2 ఎకరాల పొలం లో సాగు చేశాను. పంటలో వచ్చే తెగుళ్లు ,చీదపీడల,వాతావరణ సమాచారం కోసం రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబరు "1800 419 8800" కి కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకొనేవాడిని. 2 ఎకరాల పొలంలో

సాగుచేసిన బోండాలు రకం 75 బస్తాల దిగుబడి వచ్చింది. నా తదుపరి పంటకి నాట్లు వేయడానికి 3 బస్తాలు ఉంచుకున్నాను. మిగతా 72 బస్తాలను మా గ్రామంలో ఇతర రైతులుకి విత్తనం కోసం ఒక్కో బస్తా 2900 రూపాయలు చొప్పున విక్రయిచ్చాను. 72 బస్తాలకు గాను 208800 రూపాయలు వచ్చాయి.మాములగా అయితే 75 కేజిల బస్తా రేటు 1630 ఉంది. కానీ విత్తనం కోసం విక్రయించడం వల్ల ఒక్కొబస్తాపై అదనంగా 1270 రూపాయలు వచ్చింది. ఈవిదంగా 72 బస్తాలపై 91440 రూపాయల అదనపు ఆదాయం వచ్చింది. నేను ప్రతి యేటా వితనపై చేసే ఖర్చు 9000 రూపాయలు కలిపి 100440 రూపాయల వితనోత్పత్తి ద్వారా సంపాదించడం జరిగింది. ఈ ఆదాయన్ని నాతదుపరిపంటలకుపెట్టుబడి క్రింద ఉపయోగించు కుంటాను. రైతుల ఆర్థికాభివృద్ధికి,వ్యాసాయాభివృద్ధికి సహకరిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్ వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

డిమాండ్లు పరిష్కరించే మంచి బుద్ధిని జగన్‌కి ప్రసాదించు

- 6వరోజు సమ్మె శిబిరంలో క్రిస్మస్ వేడుకలు
- ప్రార్థించిన సమగ్రశిక్షా ఉద్యోగులు
- శాంటా క్లాజ్‌కి వినతిపత్రం

కాకినాడ, మేజర్న్యూస్ : బైబిల్ అంత పవిత్రమైన అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీని జగన్ అమలు చేసేలా మంచి బుద్ధిని ప్రసాదించమని క్రిస్మస్ సందర్భంగా ఇంద్రపాలెం లాకులు అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి శాంతాక్లాస్‌కి వినతిపత్రం అందించి సమగ్రశిక్షా ఉద్యోగులు మతాలకతీతంగా ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎం.చంటిబాబు మాట్లాడుతూ మతాలకు ఖురాన్, బైబిలు, భగవద్గీత ఎంత పవిత్రమైనవో, రాజకీయ నాయకులకు అసెంబ్లీ అంత పవిత్రమైనదని,అంతటిపవిత్రమైన అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష హోదాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానని జగన్ హామీ ఇచ్చి ఈరోజు అధికారంలోకి వచ్చాక మాట తప్పాడని విమర్శించారు.

12 సంవత్సరాల నుండి ఈ ఉద్యోగాలనే నమ్ముకుని పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులకు గత్యంతరం లేని పరిస్థితిలో కుటుంబాల పోషణ భారంగా మారడంతో, ఇచ్చే జీతాలు ఏమాత్రం సరిపోకపోవడంతో సమ్మెకు దిగాల్సిన పరిస్థితికి జగన్ ప్రభుత్వమే కారణమన్నారు. వాచ్‌మెన్ నుండి టీచర్ల వరకు ఎనిమిది రకాల కేటగిరిలలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇదే తరహా పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో సమాన వేతనాలను చెల్లించాలని 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయమంటుంటే జగన్ ప్రభుత్వం కోర్టు ధిక్కారానికి పాల్పడుతూ 8 నుండి 18 వేల లోపు మాత్రమే చెల్లిస్తూ ఉద్యోగుల శ్రమను దోచుకుంటుందని, తక్షణం టైం స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఉద్యోగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం శిబిరానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, పివివి రమణలు మద్దతు తెలియజేసారు. జేఏసీ జిల్లా కార్యదర్శి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు పివివి మహాలక్ష్మి, ఏ.లోవరాజు, సహాయ కార్యదర్శులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.

అన్నదాన భవన నిర్మాణానికి ఐదు లక్షలు విరాళం

ఆత్రేయపురం,మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం పోడూరుకు చెందిన రుద్రరాజు గజపతి కుమార్‌రాజు, రుక్మిణీ దేవి దంపతులు రూ.5 లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

కాకినాడ ఫోటోగ్రాఫర్‌కు అంతర్జాతీయ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ద్వారా అరుదైన పురస్కారం

కాకినాడ, మేజర్ న్యూస్ : న్యూఢిల్లీలో కాకినాడకు చెందిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ వాసం శెట్టి వెంకటేష్ ూ××ూజ అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు. ఇంటర్నేషనల్ ఇండియన్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ూ××ూజ) సోమవారం న్యూఢిల్లీలోని క్రియేటివ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఎల్ఐఐపిసి వార్షిక వేడుకల్లో ప్రముఖ సినీ దర్శకుడు అశోక్ తల్వార్, ఐఐపిసి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఒ.పి.శర్మ మరియు జనరల్ సెక్రటరీ అసెమ్ శర్మ చేతుల మీదుగాసర్టిఫికేట్ అందుకున్నారు.ఆర్ట్ ఫోటోగ్రఫీ రంగంలో తనను ఎంతగానో ఎప్పుడూ ప్రోత్సహిస్తు న్నారని సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీతను పలువురు అభినందించారు.

14వ రోజుకు చేరిన అంగన్వాడిల దీక్ష

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవల్లి మండలం పరిధిలోని అంగన్వాడి సెంటర్ల వర్కర్లు ఆయాలు పెరవలి మండల పరిషత్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె డిసెంబర్ 25వ తేదీ సోమవారం తో సమ్మె 14వ రోజు కు చేరుకుంది. గత 14 రోజులుగా ఆందోళన సమ్మె దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణం అన్నారు క్రిస్మస్ సందర్భంగా సోమవారం శిబిరం లో సమ్మె దీక్ష ఉదయం నుండి మధ్యాహ్నం వరకు చేసి అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆనందంగా ఇంటిల్లపాది జరుపుకోవాలని కానీ ఈ సమ్మె వల్ల దీక్ష శిబిరంలో రోడ్డు పక్కన జరుపుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి కే. కృష్ణవేణి సహాయ కార్యదర్శి బి. నాగవేణి సెక్టార్ లీడర్స్ సి.హెచ్ .విశాలి వీ. నిర్మల కన్యాకుమారి బి. రామలక్ష్మి పి. లక్ష్మి దుర్గ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య కోటలో క్రిస్మస్ వేడుకలు..

– హౌసింగ్ చైర్మన్ కుటుంబం ప్రత్యేక ప్రార్థనలు

సామర్లకోట,మేజర్న్యూస్ : ఏసుక్రీస్తు జన్మించిన సందర్భాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా సోమవారం పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని సుమారు 200 పైబడి ఉన్న క్రైస్తవ దేవాలయాల్లో ఈ క్రిస్మస్ వేడుకలు జరగగా ఆలయాలన్నీ ప్రజలతో కిటకిటలాడాయి. సామర్లకోట పట్టణం లోని ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ ఇంఛార్జి దవులూరి దొరబాబు, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావులు క్రైస్తవ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలను అందించారు. రానున్న ఎన్నికల్లో పెద్దాపురంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున స్తానికుడను, దేవుని విశ్వాసి నేను అయిన తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రేవా. బి కిరణ్ కుమార్ ను, పలు దేవాలయాల్లో సంఘ కాపరులను రాష్ట్ర కార్మిక నాయకులు సుబ్బారావు దుస్సాలువాతో సత్కరించి గౌరవించారు. అనంతరం ఆలయంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పేదలవృద్ధులకు

చీరలు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంకా సామర్లకోట పట్టణ పరిధిలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ లోను మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల షారోన్ బాప్టిస్ట్ దేవాలయంలోనూ జరిగిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో హౌసింగ్ చైర్మన్ దొరబాబు రాష్ట్ర కార్మిక నాయకులు సుబ్బారావులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. షారోను బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో దొరబాబు చేతుల మీదుగా పేదలు వృద్ధులకు 200 మందికి వస్త్రాల పంపిణీని సంఘ కాపరి రెవరెండ్ ఆర్ లాజరస్ ఆధ్వర్యంలో చేపట్టారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన కొవ్వొత్తుల ఆరాధన, కేక్ కటింగ్, చిన్నారులం నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కాగా సామర్లకోట పట్టణం మండల పరిధిలో గల 19 క్రైస్తవ దేవాలయాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, కానేటి రాజేశ్వరి బుల్లి అప్పారావు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, వైసిపి రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ దూది రాజబాబు సంఘ అధ్యక్షులు బివిస్ వందనం కార్యదర్శి టి సూర్యారావు కోశాధికారి బి అన్నపూర్ణ డానియల్, ఆయా సంఘాలకు చెందిన పాస్టర్లు కిరణ్ బాబు నాయకులు ఎం డి వి ప్రసాద్, ఆర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతత్వమే క్రీస్తు సందేశం

– ఉయిక పిటర్ సింగయ్య

ఎటపాక, మేజర్ న్యూస్ : ప్రేమతత్వమే క్రీస్తు సందేశమని కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య పేర్కొన్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక ,మండల పరిధిలో సోమవారం క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ పండగను జరుపుకున్నారు.ఉదయం 10 గంటల సమయంలోపు స్నానమాచరించి కొత్త బట్టలు అలంకరించి ఆయా ప్రాంతాలలోని క్రీస్తు దేవాలయాలకు వెళ్ళారు.క్రీస్తు భక్తి గీతాలు ఆలపించి చర్చి పాస్టర్లు క్రిస్మస్ విశిష్టతను భక్తులకు వినిపించారు.ఎటపాక మండలంలోని పట్టుచీర గ్రామంలో గల కృపా గాస్పెల్ మినిస్ట్రీస్ దేవాలయంలో పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. లోకపాప పరిహారార్థమై యేసుక్రీస్తు ఈ లోకంలో నరావతారుడిగా కన్య మరియ గర్భమందు జన్మించాడని ఏసుక్రీస్తు జననం సర్వ మానవాళికి ప్రేమ, శాంతి, దయ మార్గాలు చూపిందని ఆయన జననం సృష్టికే మూల కారణమని బోధించారు. పాస్టర్ పిటర్ సింగయ్య వృద్ధులకు,దుప్పట్లు,వితంతువులకు కొంత నగదును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలొ చర్చి సంఘకులు సొందే నాగేశ్వర రావు,కుర్సం రాజు, కుర్సం రాజమ్మ,మడకం ఉషారాణి, పెద్దలు,స్త్రీల సమాజం,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోటి మట్టి శివలింగాల తయారీలో పాల్గొన్న అస్సాం గౌహతి కామాక్యా దేవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సూర్యప్రకాశానంద మహారాజ్ స్వామీజీ

జగ్గంపేట, మేజర్న్యూస్ : ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయాల వద్ద జ్యోతుల నెహ్రూ తలపెట్టిన కోటి మట్టి శివలింగాలతో మహాకుంభాభిషేకం కార్యక్రమంలో అస్సాం గౌహతి కామాక్యా దేవి అమ్మవారి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సూర్య ప్రకాశానంద మహారాజ్ స్వామీజీ వారు ఆయన శిష్యుడు సాయి శర్మ మట్టి శివలింగాల తయారీలో పాల్గొని తన స్వహస్తాలతో మట్టి శివలింగాలు తయారు చేశారు. అనంతరం ఈ మహాత్ర కార్యక్రమాన్ని తలపెట్టిన జ్యోతుల నెహ్రూ, మణి దంపతులను నెహ్రూ కోడలు లక్ష్మీదేవిని, మనవడు అనీష్ నెహ్రూకి ఆశీస్సులు అందించి ఈ మహాత్ర కార్యం జ్యోతిర్లింగాలు అభిషేకంతో ఈ ప్రాంతం అంతా పునీతమవు తుందని తెలియజేశారు. ఈరోజు మట్టి శివలింగాల తయారీకి వేలమంది భక్తులు వచ్చి మట్టి శివలింగాల తయారీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, కుంచే తాతాజీ, రేఖ బుల్లి రాజు, గుండా శివప్రసాద్, మండపాక అప్పన్న దొర, నాగం వెంకటపతి, కాళ్ల వెంకటేష్, గల్లా రాము, ముమ్మన దుర్గ, మారిశెట్టి సింగరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు దీక్షా శిబిరంలో క్రిస్మస్ వేడుకలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మండల కార్యదర్శి కె వెంకటలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు అన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అంగన్వాడీల సమస్యల పరిష్కరిం చాలంటూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు(అనుబంధం) ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్బి అతిథి గృహం ఎదురుగా ఏర్పాటుచేసిన సమ్మె దీక్ష శిబిరం 14వ రోజుకు చేరింది. దీక్ష శిబిరం వద్ద సోమవారం కేక్ కట్ చేసి అంగన్వాడీలు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. సీఎంజగన్మోహన్ రెడ్డి మనసు మార్చి తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఏసుప్రభువును వేడుకున్నారు.ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకులు పి రామరాజు,అంగన్వాడీ యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి,సిహెచ్ కుమారి లు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలని, పెన్షన్స్ సౌకర్యం చివరి జీతంలో 50 శాతం ఇవ్వాలని,రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, సూపర్వైజర్ ప్రమోషన్‌కు 50 సంవత్సరాలు పెంచాలని,సర్వీసులో చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని,వేతనంతో కూడిన లీవ్ సౌకర్యం కల్పించాలని,మెనూ ఛార్జీలను పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,పెండింగ్ సెంటర్ అద్దెలు టిఏ బిల్లులు ఇవ్వాలని,ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి నూక రత్నం,రత్నం, రాజేశ్వరి,రాధ,రమణి,సుందరమ్మ,మంగ తదితరులు వున్నారు.

వంతెనపై ప్రయాణం చేయాలంటేనే భయం..

– పడిపోతున్న వంతెన – భయంతో వాహనదారులు

– కాలువ గట్టు కబ్జా – అధికారులకు అందిన ముడుపులు

గోకవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ముఖద్వారం అయినా తానా సెంటర్ సమీపంలో ఉన్న ఇరుకు వంతెన వద్ద ప్రతిరోజు వాహనాలు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. 115 సంవత్సరాలు గడిచిన శిధిల స్థాయికి చేరుకున్న ఈ పురాతన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మించాలని గ్రామస్తులు వాహనదారులు అధికారులకు మొరపెట్టుకున్న రోజే లేదు. ప్రతిరోజు నాలుగైదు సార్లు వాహనాలు నిలిచిపోతున్నాయి. ఒకపక్క వ్యాపారస్తులు తమ వ్యాపారాలు కోసం రోడ్డుని ఆక్రమించుకొని దుకాణాలు రోడ్డుపై పెట్టారు. దాంతో రోడ్డు మరింత ఇరుకుగా మారి వాహనాలు నిలిచిపోవడానికి ముఖ్య కారణమని వాహనదారులు చెబుతున్నారు. మరోపక్క ఊర కాలవ గట్టును కబ్జా చేసి ఇస్తానుసారంగా బిల్డింగులు నిర్మించి ఇది నా సొంతది.. అన్నట్టుగానే వ్యవహరించడంపై గ్రామ ప్రజల్లో అధికారులకు భారీగానే ముడుపులు ముట్టాయని అనుమానాలు రంకెలేస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభించిన ఎన్ హెచ్ హైవే రోడ్డును ఆపి నూతన వంతెనకు పులిస్టాప్ పెట్టారు. కనీసం అధికారులు ఒక్క సారైనా వచ్చి ఒకపక్క రోడ్డు.. మరోపక్క ఊర కాలువకు ఎవరైనా అనుమతులు ఇస్తారా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్న ఇప్పటివరకు ప్రశ్నలకు సమాధానాలు దొరకలేదు. ఏదేమైనా ప్రజల్లో వాహనదారులలో ఈ ప్రభుత్వంలో నూతన వంతెన ప్రారంభమవుతుందా లేదా అని అనుమానాలు మాత్రం బాగా ఎక్కువగా ఉన్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరకాలంటే ప్రభుత్వ ఉద్యోగులు తమ పని తాము చేసుకుంటూ పోతేనే.. సమాజం మెరుగుపడుతుంది. ఇప్పటికైనా పోయేదేమీ లేదు మార్పు మొదలైతే సమాజం బాగుపడుతుంది. ఏదేమైనా కబ్జాలకు మాత్రం కేరాఫ్ అడ్రస్ గా మారింది గోకవరం. ప్రజలు వాహనదారులు అనుమానం పడ్డట్టుగానే ఈ ప్రభుత్వంలో నూతన వంతెన పూర్తవుతుందా లేదా దినిపై అధికారులు ప్రజాప్రతినిధులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూద్దాం.

బిజెపి ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు

కూనవరం, మేజర్ న్యూస్ : దివంగత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి జయంతి సందర్భంగా వారికి ఆత్మీయ ఘన నివాళి సుపరి పరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు జీవితంలో ఒక ప్రత్యేక శైలిని వరపర్చుకొని నీతికి నిజాయితీకి మరో పేరుగా నిలిచి ఏ సిద్ధాంతం కోసం అయితే కట్టుబడి పనిచేసి ప్రజలను ఆకర్షించి దేశ ప్రధానిగా ఆరు సంవత్సరాలు నిజాయితీగా పాలన కొనసా గించి దేశంలో గ్రామ సౌభాగ్యం దేశ సౌభాగ్యంతో ఆలోచనతో గ్రామ అభివృద్ధికి 60 శాతం నిధులు ఇచ్చి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టి సామాన్య ఆహార భద్రత కోసం పనికి ఆహార పథకం పెట్టి కోట్ల మందికి ఆకలి తీర్చి అదేవిధంగా దేశంలో రవాణా నిర్మాణం చేపట్టడం అంత్యోదయ ద్వారా 35 కేజీలు రైస్ కార్డ్స్ ఇచ్చి నిరంతరం పాలకుడిగా నిలిచిన అటల్ బీహార్ వాజ్పేయి గారికి ఇవే మా శతకోటి నివాళులు అర్పించిన వారు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల రామారావు గిరిజన మోర్చా జిల్లా నాయకులు సోడి రమేష్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సి (జీడి) అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్

– సీఐ స్వామి నాయుడు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలం లో ఎస్ ఎస్ సి (జి డి) ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు డిసెంబర్ 26న మంగళవారం ఉదయం 9గంటలకి రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్ల నందు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు తెలిపారు. పోలీసులు నిర్వహించిన టెస్ట్లో ఉత్తీర్ణత చెందిన అభ్యర్థులకు కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్లో 40 రోజులపాటు ఉచిత శిక్షణ, వసతి సదుపాయం రంపచోడవరం ఏ ఎస్ పిజగదీష్ ఆడహల్లి వారు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐస్వామి నాయుడు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సిఐ స్వామి నాయుడు కోరారు. రాజవొమ్మంగి, జడ్డంగి స్టేషన్ పరిధిలో గల ఎస్ ఎస్ సి (జి డి)కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు నేడు ఉదయం 9 గంటలకు పోలీసులు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్ కొరకు ఆయా పోలీస్ స్టేషన్లకు సకాలంలో హాజరు కావాలని రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్సైలు వెంకయ్య, రఘునాథ రావులు కోరారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘననివాళి

పి.గన్నవరం, మేజర్ న్యూస్ :భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు అందించిన పరిపాలనను స్మరించుకుంటూ ఈరోజు పి గన్నవరం మండలం బెల్లంపూడి గ్రామంలో బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తిక్క సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బెల్లంపూడి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి, వాజ్పేయి గారి చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి ఘనంగా నివాళులు బిజెపి శ్రేణులు అర్పించారు. అనంతరం పి గన్నవరం మండలం ఏరియా ఆసుపత్రి నందు పేషెంట్లకు పళ్ళు, బిస్కెట్లు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్, బెల్లంపూడి మాజీ సర్పంచ్ చీకరమెల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి అడ్డాల వెంకటేశ్వరరావు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మేడిది సత్యనారాయణ, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దిగుమర్తి ఏడుకొండలు, బిజెపి కార్యకర్త అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి బృందనాట్యం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన నరుకుల సాయి శ్రీ ప్రియ

పెరవలి, మేజర్ న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీగవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కూచిపూడి కళాకారులతో కూచిపూడి కళావైభవం పేరుతో 7,209మంది కళాకారులు ఒకేసారి ప్రదర్శించిన కూచిపూడి బృందనాట్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం పొందింది ఇంతటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో మన ఖండవల్లి గ్రామం శ్రీ నృత్యప్రియ డాన్స్ అకాడమీ గురువు కుమారి నరుకుల సాయిశ్రీప్రియ, ఉమాశ్రీవాణి వీరి శిష్యబృందం బి. సరస్వతి, కె.హాసిని, ఎస్. జ్యోత్స్న. రాఘవి, జి. దేవి ఈ కార్యక్రమంలో ఝునుత శబ్దం, శృంగారలహరి సాంప్రదాయ కూచిపూడి నృత్యాంశాలను బృంధ నాట్యంలో ప్రదర్శన చేయడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం పొందడం జరిగినది అని నరుకుల సాయి శ్రీ ప్రియ తొలి గురువు తండ్రి నరుకుల శక్తిబాబు మేజర్ న్యూస్ కు తెలియజేశారు డిసెంబర్ 25వ తేదీ సోమవారం పెరవలి మండలం కండవల్లి గ్రామంలో ఆయన స్వగృహం నందు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ చిన్నతనం నుండి నాట్యానికి అంకితమైన తమ కుమార్తె సాయి శ్రీ ప్రియ ఈ ఘనత అందుకోవటం అద్భుతంగానూ ఆనందంగానే ఉందన్నారు కాగా పెరవలి మండలానికి చెందిన పలువురు ప్రముఖులు సాయి శ్రీ ప్రేమ అభినందించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులుగా ఎన్‌వివిఎస్ మూర్తి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులుగా ఎన్ వి వి ఎస్ మూర్తి పదవీ బాధ్యతలను స్వీకరిం చడం జరిగింది. ఆదివారం జిల్లా కలెక్టర్ మాధవీలతను మర్యాద పూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టు అందచేశారు. 2007 లో గ్రూప్ వన్ అధికారిగా ఎంపికై తొలిసారిగా పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తొండంగి మండలం లో మండల అభివృద్ధి అధికారిగా ప్రభుత్వ సర్వీస్‌లో జాయిన్ అవ్వడం జరిగింది. తదుపరి కడియం, రాయవరం, రాజానగరం ఎంపీడీవో గా పదవీ బాధ్యతలను నిర్వహించారు. ప్రస్తుతం కాకినాడ జెడ్పీ కార్యాలయం పరిపాలన అధికారిగా 2022 నవంబర్ నుంచి పని చేయుచున్నారు. ఇటీవల ప్రభుత్వం కల్పించిన పదోన్నతుల లో భాగంగా డివిజనల్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొందడం జరిగింది. ,ప్రస్తుతం రాజమహేంద్రవరం , తూర్పు గోదావరి జిల్లాకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులుగా ప్రభుత్వం నియమించిన దృష్ట్యా ఎన్ వి వి ఎస్ మూర్తి పదవీ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మూర్తికి అభినందనలు తెలిపారు.

గిరిజనులకు మోటార్ కనెక్షన్ తొలగించవద్దు

– సిపిఎం డిమాండ్

కూనవరం, మేజర్ న్యూస్ : బురద గూడెం (హర్వాయిగుడెం) గ్రామ గిరిజన రైతుల పోలాలో వేసిన విద్యుత్ ట్రాన్స్ ఫర్ లు ను విద్యుత్ శాఖ అధికారులు తీసుకు వెళ్లి న వాటిని తిరిగి రైతుల కు ఇవ్వాలని పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య డిమాండ్ చేశారు. గతంలో ఎన్ టి ఆర్ జల శ్రీ పతకం కింద గిరిజన ప్రాంతాల్లో గిరిజన రైతుల పొలాలో విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి బోరు కు ఒక ట్రాన్స్ ఫర్ ఇచ్చింది. బోర్లు లో నిటినిల్వ తక్కువ వున్న కారణంగా మోటార్లు పని చేయక గిరిజనులు ఆర్థిక ఇబ్బందులతో నడప లేక పోతే అదే వారి బలహీనతను చూచిన విద్యుత్ అధికార్లు తీసుకు వెళ్లారని అన్నారు. ప్రస్తుత అనావృష్టి అతివృష్టి పరిస్తితిలో మేము కొత్త బోరు బావులు కొట్టించి మోటార్లు పెట్టి పంటలు పండించటానికి మాకు మంజూరు అయిన విద్యుత్ ట్రాన్స్ ఫర్ లు మాకు కావాలి అంటున్నారు కాబట్టి తక్షణమే బురద గూడెం గ్రామ గిరిజనుల పొలాల్లో వున్న విద్యుత్ లైన్లు కు ట్రాన్స్ ఫర్ లు అమర్చాలి. అలాగే వాడుక లేని విద్యుత్ కనెక్షన్లు కు బిల్లులు ఇచ్చి వున్నారు వాటిని బిల్లును రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

వన్నెపూడిలో నేడు దత్త జయంతి

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు మండల పరిధి వన్నెపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.దత్త జయంతిని పురస్కరించుకొని 26వ తేదీ నుండి 28వ తేదీ గురువారం వరకు రెండు రోజుల ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.26 తేదీ ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సర్వదర్శనం కల్పించడం జరుగుతుందని ఆలయ అర్చకులు గోవర్ధనం గణేష్ ఆచార్యులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి స్వామివారికి పంచామృతాభిషేకాలు జరుగుతాయని తదనంతరం గణేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో 100 మంది దత్త స్వాములచే వైఖానసాగమన,వైఖానస అగము శాస్త్ర ప్రకారం విశేష పూజలు,ఆరాధనాభిషేకాలు, లక్ష తులసి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే మధ్యాహ్నం 3గంటల నుండి పూర్ణాహుతి హోమంతో పాటు సాయంత్రం 6 గంటల నుండి స్వామివారి ఆలయ ప్రాంగణంలో దత్త స్వాములచే 1125 ప్రమిదలతో దీపాలంకరణ చేయడం జరుగుతుందని వివరించారు. స్వామి వారి దత్త జయంతిని పురస్కరించుకొని అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దత్త జయంతి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని గ్రామ సర్పంచ్ కందా సుబ్రమణ్యం,కమిటీ సభ్యులు కోరారు.

మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అంబాజీపేట, మేజర్న్యూస్: మండలంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ ప్రార్థనామందిరములలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసారు. క్రీస్తు యొక్క మహిమలను వివరించి క్రీస్తు కీర్తనలు ఆలపించారు. ఏయుపిఎఫ్ అధ్యక్షులు పాస్టర్ ఎస్.లాజర్, మాచవరంలో సెక్రెటరీ డాక్టర్ బి.ఆర్. విలియమ్స్, పుల్లేటికుర్రు, ట్రెజరర్ డాక్టర్ కే.విజయ్ కుమార్, చిరుతపుడి, మండలం క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు పాస్టర్ కుసుమ రత్నం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ సెక్రటరీ డాక్టర్ ధనరాజు చికిలే, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాస్టర్ కరుణాకర్, మెట్ల రాంజీనగర్, రీజనల్ చైర్మన్ పాస్టర్ యు.ప్రశాంత్ కుమార్, పాస్టర్ వై.విజయ్ మొసలపల్లి, యు.యషయా, పసుపల్లి పాస్టర్ ఎల్.సీ యోనురాజు,చిరుతపూడి,ప్రార్థనా మందిరాలలో క్రిస్మస్వేడుకలుఘనంగా జరుపుకున్నారు.

శ్రీ బాల గణపతి కాపు కళ్యాణమండపం త్వరలో పూర్తి

- గౌరవ అధ్యక్షులు లింగం రవి వెల్లడి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : శ్రీ బాల గణపతి కాపు కళ్యాణ మండపం కాపు భవన్‌ను జనవరి నెల ఆఖరికి పూర్తి చేస్తామని సంఘ గౌరవ అధ్యక్షులు రాష్ట్ర వైసిపి కార్యదర్శి లింగం రవి వెల్లడించారు. స్థానిక రాయుడుపాలెంలో శ్రీ బాలగణపతి కాపు కళ్యాణమండపం కార్యవర్గం పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైసీపీ కార్యదర్శి యువకాపునాడు రాష్ట్ర కార్యదర్శి లింగం రవి పాల్గొన్నారు. అధ్యక్షులు ఉప్పులూరు బుల్లయ్య, కార్యదర్శి విజ్జపరెడ్డి ఏసుబాబు, కోశాధికారి గాదె చక్రరావు లు మాట్లాడుతూ మా కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు సమకూర్చిన ఎమ్మెల్యే కన్నబాబు కృషి మరువలేము అని, త్వరలో మోడల్ కాపు భవనంగా దాతల సహకారంతో నిర్మిస్తామని అన్నారు. అనంతరం మండల జేఈ వాసుదేవరావుతో నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం పరిశీలించి, ఎమ్మెల్యే కన్నబాబు ఆదేశాలతో కాపు భవన్ ను పూర్తి మౌలిక సదుపాయాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తామని అన్నారు. ముందుగా లింగం రవి తన వంతు సహకారంగా కాపు కళ్యాణమండపం నిర్మాణానికి 25 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కామిరెడ్డి బాబురావు, వేడబోయినరామారావు,చోడిశెట్టి నాగేశ్వరరావు,చోడిశెట్టి సత్యనారాయణ, రామకృష్ణ, పేరాబత్తుల ప్రసాద్,గొల్లపల్లి సత్తిబాబు,పైల సూర్యనారాయణ, టంకాల కామేశ్వరరావు, గాదే బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహ్మద్ రఫీ శత జయంతి ముఖ్య అతిథిగా ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మధుర గాయకులు, మహ్మద్ రఫీ శత జయంతి కార్యక్రమం స్థానిక జిత్ మోహన్ మిత్ర కళావేదిక నందుజరిగింది. ఈకార్యక్రమానికినట గాయకులు,శ్రీపాద జిత్ మోహన్ మిత్ర పర్యవేక్షణ చేయగా...ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా డి.వి.వి.యస్ నారాయణవిచ్చేశారు. దొండపాటిసత్యంబాబు, అధ్యక్షత వహించగా, ఆత్మీయ అతిథులుగా బొడ్డపాటి సీతారామారావు, వి.జగపతి, రవీంద్రనాథ్ గిరి పాల్గొన్నారు. డా.గిరజాల సోమరాజు నాయుడు సభాపరిచయకర్తగా,నూజిల్లసూరిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రకాశనం గావించారు.. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. తన చిన్న తనం నుంచే జిత్ మోహన్ మిత్ర పాటలకు ఆకర్షతుడినని, గాయకుడిగా,నటుడిగా,చెరగని శ్రీపాద మిత్ర మాట్లాడుతూ ముద్ర వేసి,అన్ని రంగాలలో సంతృప్తికర జీవితాన్ని గడిపారని , అలాంటి విశిష్ఠ వ్యక్తికి రఫీ జీవిత సాఫల్య పురస్కారం అందించడం,సమంజసమని, మరపురాని ఘట్టమని, ఆనందం వ్యక్తం చేశారు. శ్రీపాద మిత్ర మాట్లాడుతూ గాయకుడిగా తాను తొలి నాటి నుంచి రఫీ పాటలు పాడి పలు అవార్డులు, పేరు ప్రఖ్యాతులు సంపాదించానని, గజల్ శ్రీనివాస్ చేతులు మీదుగా జీవిత సాఫల్య పురస్కారం అందుకోవడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాదర్, జల్లి శివప్రసాద్, పి.వి.యస్.కృష్ణారావు, గిడ్డి నరసింహ మూర్తి, డి.యస్.శ్రీనివాస్,పిచ్చుక మహేష్, డా.వంక బాలకృష్ణ, హరి, అవధాని,విశ్వనాథ్,రామ్ మోహన్ రావు,అడబాల మరిడియ్య ,రామచంద్రరావు,జిత్ మోహన్ మిత్ర బృంద సభ్యులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

నేడే ఆడుదాం ఆంధ్ర ప్రారంభం..కలెక్టర్

పార్వతీపురం, మేజర్న్యూస్: జిల్లాలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలియజేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం ప్రారంభం కానుంది. జిల్లాకు 79,800 ఆటగాళ్లు రిజిస్ట్రేషన్ లక్ష్యం కాగా 82.59 శాతంతో 65, 905 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

మడకశిర తహసీల్దార్ మూర్నావలి సస్పెన్షన్‌పై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అచ్చెన్న లేఖ

అమరావతి, మేజర్న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం మడకశిర తహశీల్దార్ మూర్నావలి అవినీతి అంశంపై మాట్లాడినందుకు సస్పెండ్ చేశారన్నారు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు.ఏకారణంతోఅయినాలంచంతీసుకోవడం సమర్థ నీయం కాదన్నారు ఆయన. అయితే, మూర్నావలి లేవనెత్తిన సమస్య పైనా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు .ప్రభుత్వంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయోమూర్నావలివివరించారన్నారు అచ్చెన్నాయుడు. వ్యవస్థలు ఎంత నిర్వీర్యం అయ్యాయో కూడా తెలుస్తోందన్నారు. వీడియో ద్వారా మూర్నావల్లి వెల్లడించిన సమస్య పరిష్కారంపై, ప్రభుత్వం దృష్టి పెట్టకుండాసస్పెండ్‌చేయడంవిడ్డూరంగా ఉందన్నా రు అచ్చెన్నాయుడు. ప్రభుత్వ చర్య చూస్తుంటే వ్యాధికి కాకుండా వ్యాధి లక్షణాలకు చికిత్స చేస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేసారు. మూర్నావలి సస్పెన్షన్ ఆర్డర్‌ను ఉపసంహరించుకుని సమస్యకు మూలంపై ప్రభుత్వ దృష్టి పెట్టాలన్నారు. మూర్నావలి ప్రకటన ద్వారా పరిస్థితుల గురించి తెలుసుకొని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలన్నారు.

నేటి నుండే ఆడుదాం ఆంధ్ర క్రీడలు

జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి వెల్లడి

తిరుపతి, మేజర్న్యూస్: ఈ నెల 26 నుండి 47 రోజుల పాటు జిల్లాలో 691 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో "ఆడుదాం ఆంధ్ర" పండుగ వాతవరణంలో నిర్వహించేలా అందుకుతగ్గ ఏర్పాట్లు పూర్తియ్యాయని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో "ఆడుదాం ఆంధ్ర"క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సాంప్రదాయ క్రీడల ఆటవిడుపుకు క్రీడాకారులు ప్రజలుభాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు. క్రికెట్, వాలీబాల్, కుడ్డీ,జో-లో,బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించి జిల్లాలో మొత్తం1,53,423 మందిక్రీడాకారులుపోటీలో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని,అలాగే క్రీడాభిమానులు కూడా 15150 మందినమోదుచేసుకున్నార.

జిల్లాకేంద్రంలో ప్రారంభోత్స వానికి నెహ్రూమున్సిపల్ హైస్కూల్ వేదికగా నిర్వహించనున్నామని ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు,ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొననున్నా ్నారు.

నేటి నుండే "ఆడుదాం ఆంధ్రా"

క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ పోటీలు
పోటీల్లో పాల్గొననున్న 1,42,728 మంది క్రీడాకారులు
క్రీడా సంబరానికి ఏర్పాట్లు పూర్తి

విజయనగరం, మేజర్న్యూస్: నేటి నుంచి జిల్లాలో భారీ క్రీడా సంబరం ప్రారంభం కానుంది. ఇందుకు అంతటా ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయి. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ స్థాయిల్లో జరిగే ఈ పోటీల్లో వందలాది మంది క్రీడాకారులు పాల్గొనేందుకు రంగం సిద్ధమయ్యింది. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలకు స్పోర్ట్స్ కిట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు ఇవ్వనున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో మంగళవారం నుంచీ జిల్లా వ్యాప్తంగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గత నెల 20 నుంచి తమ పేర్లను సచివాలయాల్లో ఉచితంగా పేర్లను రిజిష్టర్ చేయించుకున్నారు. ఇలా ఇప్పటికు వరకు సుమారుగా లక్షా, 42 వేల, 728 మంది క్రీడాపోటీలకు పోటీలకు ముందుకు వచ్చారు. ఇప్పటికీ కూడా క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధపడే వారికి అవకాశాన్ని కల్పించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో ఈ పోటీలు జరుగతాయి. క్రీడల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా యంత్రాంగం, వీటిపై ఇప్పటికే విస్తృత ప్రచారాన్ని నిర్వహించింది. ప్రతీ గ్రామంలో, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. జట్లుగా ఆడే క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలకు ఇప్పటివరకు 12188 జట్లను ప్రత్యేక యాప్ ద్వారా రూపొందించారు. మిగిలిన క్రీడాకారులు వ్యక్తిగతంగా పోటీల్లో తలపడతారు. పోటీలకు అవసరమైన సుమారు 20,296 క్రీడా పరికరాలను ఆయా గ్రామాలకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 342 క్రీడా మైదానాల్లో పోటీలు జరగనున్నాయి. జిల్లాలోని 626 సచివాలయాల పరిధిలో క్రీడాపోటీలు జరగనుండగా, వీటి నిర్వహణలో సహకరించేందుకు 6,260 మంది క్రీడా వాలంటీర్లను ఎంపిక చేశారు. వీరందరికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేసి, అవసరమైన పరికరాలను అందజేశారు. కొంతమంది ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఒకటి కంటే ఎక్కువ క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 6 వేల మ్యాచ్‌లు జరగ నున్నాయి. డిసెంబరు 26 నుంచి జనవరి 9 వరకు సచివాలయ స్థాయిలో, జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5 వరకు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయి. ఆసక్తి ఉండి 15 ఏళ్లు పైబడిన వారికి ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించింది. ప్రతి సచివాలయం పరిధిలో క్రీడా మైదానాలను ఇప్పటికే సిద్ధం చేసి, క్రీడా సామగ్రిని తరలించారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి విజేతలకు నగదు బహుమతి ఉంటుంది. సచివాలయ స్థాయిలోని విజేతలకు స్పోర్ట్స్ కిట్లను బహుమతిగా ఇస్తారు. క్రీడాకారులకు మైదానం వద్దే భోజన సదుపాయాన్ని కల్పించారు. త్రాగునీరు, ప్రథమ చికిత్సా కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. జట్ల మధ్య జరిగే పోటీల స్కోర్ బోర్డును ఆఫ్‌లైన్‌తో బాటు ఆన్ లైన్ ద్వారా కూడా ప్రదర్శిస్తారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పర్యవేక్షణలో విద్యాశాఖ, పంచాయితీరాజ్, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా తదితర వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో యువజన సర్వీసుల శాఖ ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తోంది.

ఆడుదాం ఆంధ్రా పోటీల వివరాలు :-
పోటీలు జరగనున్న సచివాలయాలు : 626
స్పోర్ట్స్ వలంటీర్లు : 6260,క్రీడా మైదానాలు : 342
క్రీడా పరికరాలు : 20,296,పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు : 142728,పురుషులు : 75873,స్త్రీలు : 27505
మొత్తం జట్లు : 12188,మహిళల జట్లు : 3592
పురుషుల జట్లు : 8596

గోపీనాథపట్నంలో శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం

ఉంగుటూరు, మేజర్న్యూస్: డిప్యూటీ సీఎం, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారధ్యంలో.. ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం గ్రామంలో..జరుగుతున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి శిఖర ప్రతిష్ట, ముక్కోటి మహోత్సవాలు సోమవారంతో ముగిసాయి. దివంగత కొట్టు వెంకటేశ్వరరావు, సరస్వతి దంపతులు 62 సంవత్సరాల క్రితం తమ వ్యవసాయ క్షేత్రంలో ఆలయాన్ని నిర్మించారు. దాని స్థానంలో వారి కుమారులు, డిప్యూటీ సీఎం కొట్టు సారధ్యంలో ఆయన సోదరులు, కుటుంబీకులు రాతి కట్టడంతో నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో గత నెలలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు జరిగాయి. తిరిగి ఈనెల 19వ తేదీ నుంచి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం, 21వ తేదీ నుంచి ముక్కోటి మహోత్సవాలు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ మహా కృతువు సోమవారంతో ముగిసింది. ప్రఖ్యాత వేద పండితులు వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ మహా కృతువు జరిగింది. ఇందులో భాగంగా సోమవారం శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. మంత్రి కొట్టు సత్యనారాయణ, సౌధని కుమారి దంపతులు, ఆయన సోదరులు కొట్టు మురళి, కొట్టు తాతాజీ దంపతులు పీటలపై కూర్చుని శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పంచామృతాభిషేకాలు, అష్ట విధ మృత్తికలతో అభిషేకం, 27 రకాల ఔషధ మూలికలు, 12 నది జలాలు, మూడు సముద్ర జలాలు తో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. నూతన వస్త్రాలు సమర్పించి శ్రీరాములు వారికి స్వర్ణ కిరీటం, సీతా లక్ష్మణ ఆంజనేయ స్వాములకు వెండి కిరీటాలు సమర్పించారు. పచ్చ కర్పూర నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా పట్టాభిషేకం నిర్వహించిన మంత్రి కొట్టు దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. రుత్వికులు, వేద పండితులు, అర్చక స్వాముల వేద పఠనం, మంత్రోచ్ఛరణలు, వాయిద్య కారుల తాళమేళాలతో శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం ఎంతో కనుల పండుగగా కొనసాగింది. దీనిని తిలకించేందుకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరుతూ, శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం మహోత్సవం నిర్వహించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. గోపీనాథ పట్నం గ్రామంలోని తమ వ్యవసాయ క్షేత్రంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం తో పాటు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల ఆలయం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

క్రీడాస్ఫూర్తిని చాటేలా 'ఆడుదాం ఆంధ్ర'

- కమిషనర్ నాగ నరసింహారావు
- ఏర్పాట్ల పరిశీలన

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని క్రీడా స్ఫూర్తిని చాటేలా పటిష్టవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు చెప్పారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పండుగ ఏర్పాట్లను కమిషనర్ నాగ నరసింహారావు ఆయా అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్‌లో ఈ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్, కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ కృతికా శుక్ల, కాకినాడ సిటీ శాసనసభ్యులు శ్రీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి ప్రారంభిస్తారని కమిషనర్ చెప్పారు. ఐదు క్రీడాంశాలలో జరిగే ఈ ఆడుదాం ఆంధ్ర పోటీలకు కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో సుమారు 23 వేల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారన్నారు.

సచివాలయాల పరిధిలో జరిగే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని నియోజకవర్గ స్థాయికి ఆ తరువాత జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా పరికరాలతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా అందిస్తామన్నారు. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఏసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్నారు.

ధర్మకర్తలమండలి మాజీ చైర్మన్ మట్టపల్లి రమేష్ మృతి..

సామర్లకోట, మేజర్ న్యూస్ : పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీచైర్మన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మట్టపల్లి రమేష్ బాబు అస్వస్థతతో చికిత్స పొందుతూ సోమవారం మెడికవర్ ఆసుపత్రిలో మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా సామర్లకోట పట్టణానికి రమేష్ బాబు వ్యవహరించడమే గాక ఆ పార్టీ తరపున కౌన్సిలర్ గా గెలుపొంది కౌన్సిల్ లో బలమైన ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి తన భార్యను కౌన్సిలర్ గా గెలిపించారు. తదుపరి వైసీపీలోకి చేరి పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైసీపీ పార్టీ నుంచే స్థానిక భీమేశ్వరాలయం ధర్మకర్తల మండలికి చైర్మన్ గా నియమితులై ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. కాగా ఈయన కొద్ది రోజులుగా అస్వస్థతకు గురి స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు.

-మట్టపల్లి మృతికి పలువురు సంతాపం : బేబీస్ రాలే ధర్మకర్తల మండలి చైర్మన్ సీనియర్ కౌన్సిలర్ అయిన మట్టపల్లి రమేష్ బాబు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దావులూరు దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మల రామస్వామి (బాబు), రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజేష్, గోకిన సునేత్ర దేవి లతోపాటు పలువురు అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అన్ని పార్టీలు చెందిన నాయకులు రమేష్ బాబు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన విడిచి వెళ్ళిన కుటుంబానికి ఆదరణ లభించాలని వారు ప్రార్థించారు.

జగనన్న పండగ మీకు.. పస్తుల మాకా..? అంటూ అంగన్‌వాడీల నిరసన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : క్రిస్మస్ రోజు తన కుటుంబంతో కలసి పండగ చేసుకుంటున్న జగన్‌మోహన్ రెడ్డి అంగన్వాడీ వర్కర్లను పస్తులతో ముంచిందని ఎ.పి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ విమర్శించింది. జగనన్న పండగమీకు.. పస్తులు మాకా అంటూ ప్లెకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేసారు. ఎ.పి. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె 14వ రోజు మున్సిపల్ సెంటర్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెటెంట్‌లోనూ, రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద అంగన్‌వాడీలు ప్లెకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యదర్శి దాడి బేబి మాట్లాడుతూ పండుగ రోజు కూడా అంగన్‌వాడీలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుపైనే కూర్చోబెట్టిందని అన్నారు. పండుగ రోజు కూడా పస్తులతో మాడ్చడం న్యాయం కాదని అన్నారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిలా పరిపాల చేస్తానని చెప్పిన జగన్‌మోహన్ రెడ్డి ఆయన చెప్పిన దానికి విరుద్ధంగా అంగన్‌వాడీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పండుగ సందర్భంగా సొంత ఊరులో కుటుంబంతో గడుపుతున్న జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అక్క చెల్లెమ్మలంటూ ఊదరగొట్టిన జగన్‌మోహన్ రెడ్డికి అంగన్‌వాడీలు అక్క చెల్లెమ్మల్లా కనపడడం లేదా అని ప్రశ్నించారు. బిల్లులు ఇవ్వక పోయినా వాటిని మా వేతనాల నుండే కట్టామని గుర్తు చేసారు. లబ్ధిదారులతో కలసి ఆందోళన నిర్వహించామని వారి నుండి అపూర్వ స్పందన వచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకూ శాంతియుతంగా ఆందోళన చేసిన అంగన్‌వాడీలు భవిష్యత్‌లో అందర్ని కలుపుకొని మిలిటింట్ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగమణి, అమల, టి.ఎల్. పద్మ, కాలే దేవి, జె.కుమారి, జ్యోతి, లోవతల్లి, వసంత కుమారి, వెంకట లక్ష్మీ, నాగమణి, స్నేహలత, సావిత్రి, రత్నం, లక్ష్మీ, మహాలక్ష్మీ, లోవకుమారి, మంగలక్ష్మీ, రజని, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి వేడుకలు ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 10.30 నుంచి ప్రారంభం

- పాల్గొనున్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు
- జిల్లాలోని 512 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో పోటీలు - కలెక్టర్ కె. మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా నుంచి ప్రారంభించ నుండగా,జిల్లాస్థాయి క్రీడా వేడుకలు రాజమహేంద్రవరం లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఉ.10.30 కి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "ఆడుదాం ఆంధ్రా" క్రీడా వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి గుంటూరు జిల్లా నుంచి పోటీలను ఉదయం 10.30 గంటలకి ప్రారంభిసున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి వేడుకలను, నియోజక వర్గ, మండల, సచివాలయ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో ఆయా నియోజక వర్గాల ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు, శాసన మండలి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధుల ఆయా సచివాలయాల్లో జరిగే క్రీడా పోటీలను ప్రారంభించడం జరుగుతుందని మాధవీలత తెలిపారు. ఈ పోటీల్లో పురుషులతో పాటు మహిళా క్రీడా కారులు పెద్ద ఎత్తున పాల్గొనేలా క్షేత్ర స్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ కె. మాధవీలత, మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ, తానేటి వనిత , ఎంపి మార్గాని భరత్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొననున్నట్లు జిల్లా క్రీడా ప్రధాన శిక్షకులు బి ఎమ్ ఎమ్ శేషగిరి తెలిపారు.

వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

తాడ్వాయి, మేజర్న్యూస్:ములుగు జిల్లా లోని తాడ్వాయి మండలం శ్రీ మేడా రం సమ్మక్క సారలమ్మ వన దేవతలను స